
విశ్వ జ్యోతి పిక్చర్
మాతృమూర్తి
దర్శకత్వం
మానాపురం అప్పారావు
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
దాసరి నారాయణ రావు
నిర్మాతలు:
వి.వి. రాజేంద్రకుమార్ B.A.,
కె. సత్యనారాయణ B.Sc.,

నటీనటులు

పద్మశ్రీ బి. సరోజదేవి, అంజలీదేవి, పండరీబాయి,
రమాప్రభ, అనిత, సురభి బాల సరస్వతి,
హరనాధ్, గుమ్మడి. చంద్రమోహన్, రాజబాబు,
అల్లు రామలింగయ్య. రావి కొండలరావు,
బేబి గౌరి, బేబి మున్ని.

అతిథి నటులు :
కృష్ణంరాజు, ధూళిపాళ.

నృత్యాలు :
జ్యోతిలక్ష్మి, హాలం.

★

ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు :
దాసరి నారాయణరావు

అసోసియేట్ ప్రొడ్యూ... :
వి. వసంతకుమార్

దర్శకత్వం :

మానాపురం అప్పారావు

నిర్మాతలు :

వి. వి. రాజేంద్రకుమార్, B. A.,
కె. సత్యనారాయణ, B. Sc.
శ్రీ ఫిలింస్.

పాటల పుస్తకం వెల : 10 పైసలు.

"మాతృమూర్తి"

- కథా సంగ్రహం -

"పుట్టిన ప్రతి బిడ్డ పిలిచే మొదటి పిలుపు అమ్మ" ఆ అమ్మ కోసం తపించేవాళ్లు కొందరు - ఉన్న అమ్మను దూరం చేసుకునే వారు కొందరు. పార్వతి కన్నబిడ్డ రాము. ఆమె పెంచిన బిడ్డ రవి. రవి అన్నపూర్ణమ్మ కొడుకు. అన్నపూర్ణమ్మ, పార్వతి స్నేహితురాండ్రు. భర్తను దూరం చేసుకున్న అన్నపూర్ణమ్మ తన శీలాన్ని కాపాడుకోవడానికి ఒక దుర్మార్గుణ్ణి హత్యచేసి, తన బిడ్డ రవిని పార్వతి చేతుల్లోపెట్టి హంతకురాలిగా పధ్నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పొందింది.

వరదల్లో పార్వతి, ఆమెభర్త జగన్నాధం వేరయిపోయారు. భర్త ఆచూకీ తెలియని పార్వతి ఒకచోట స్థిరపడి కుట్టుపని చేసుకుంటూ రవి, రాములను పెంచి పెద్ద చేసింది.

రవి తనతో కాలేజీలో చదువుతున్న రిటైర్డుజడ్జి శ్రీనివాసరావుగారి ఏకైక పుత్రిక సరోజను ప్రేమించాడు. ఇద్దరూ పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయాని కొచ్చారు.

రాముకి, ABC కూతురు వనజకి మధ్య కోపంతో ప్రారంభమైన పరిచయం వనజ అన్న రాజు మధ్యవర్తిత్వంతో ప్రేమగా మారింది.

పిల్లల చదువులకోసం పార్వతిచేసిన అప్పులకు ఒత్తిడి తెచ్చాడు శేషయ్యశెట్టి. తమ కోసం తల్లి పడుతున్న బాధను అర్థం చేసుకొన్న రాము ఎలాగయినా తల్లి మనసును కుదుటపర్చాలని చదువుకు స్వస్తి చెప్పి రాత్రి పగలు కష్టపడి అప్పు తీర్చేశాడు. సరోజ పెళ్ళికి ప్రయత్నాలు చేస్తున్న శ్రీనివాసరావుకు సరోజ రవిని ప్రేమించిందన్న సంగతి

తెలుసుకొని ఉగ్రుడయ్యాడు. తండ్రి అయిష్టాన్ని గుర్తించిన సరోజ ఆత్మహత్య చేసుకోడానికి పూనుకొంది. అది గమనించిన శ్రీనివాసరావు సరోజ యిష్టప్రకారమే పెళ్ళి చెయ్యడానికి ఒప్పుకున్నాడు.

కాని ఈ యిల్లరికపు పెళ్ళికి పార్వతి మొదట్లో ఒప్పుకోలేదు కాని రాము ఒత్తిడివల్ల ఒప్పుకోక తప్పిందికాదు. పెళ్ళి నిశ్చయమైంది – ఆ తరుణంలో అన్నపూర్ణమ్మ స్పృహలేని స్థితిలో పార్వతి యింటికి తీసుకురాబడింది. పార్వతిని గుర్తించిన అన్నపూర్ణ తన బిడ్డను యివ్వమని కోరింది. పార్వతి సందిగ్ధపరిస్థితిలో పడింది. తనేం చెయ్యాలి– రవికి పెళ్ళి నిశ్చయమైంది. ఎవరితోనో కాదు – అన్నపూర్ణమ్మకు పద్నాలుగు సంవత్సరాలు శిక్ష విధించిన రిటైర్డు జడ్జి శ్రీనివాసరావు కూతురుతో. శ్రీనివాసరావుకు రవి ఎవరి కొడుకో తెలిస్తే ఈ పెళ్ళికి ఒప్పుకోడు – ఆ బిడ్డ భవిష్యత్తు నాశనం కాకుండా పెళ్ళి జరగాలంటే రవి తనబిడ్డగానే ఉండాలి.... అంటే పెంచిన బిడ్డ భవిష్యత్తుకోసం తన బిడ్డను త్యాగం చెయ్యాలి.

పార్వతి చేస్తుందా ?

చేస్తే దాని పర్యవసానం ఏమిటి ?

కన్నబిడ్డను పరాయిబిడ్డగా అర్పించిన మాతృమూర్తి మనోక్షోభ ఎలా ఉంటుందో తెరపై చూడండి.

పాట నెం. 1

రచన: రాజశ్రీ   పాడినవారు: సుశీల

పార్వతి : అమ్మకు మీ రిద్దరు ఒకటే ఒకటే
ఏ కంటిలోన నలుసుపడిన బాధ ఒక్కటే
బాధ ఒక్కటే ॥అమ్మ॥
చెడ్డవారితో చెలిమి చేయకూడదు
ఎగతాళికైనసూ కల్లలాడకూడదు
కలిమి కలిగినా మనిషి మారకూడదు
నీ మనసులోని మంచితనం విడువకూడదు
ఈ తల్లి మాట జీవితాన మరువకూడదు ॥అమ్మ॥
శ్రద్ధగాను చదువు లెన్నో చదవాలి
మీకు బుద్ధిమంతులనే పేరు రావాలి
రామ లక్ష్మణుల రీతి మెలగాలి
మీరు కలకాలం కలిసి మెలసి ఉండాలి
ఈ తల్లి కన్న పసిడి కలలు పండాలి ॥అమ్మ॥

పాట నెం. 2

రచన: కొసరాజు   పాడినది: S. P. బాలసుబ్రహ్మణ్యం

రాము : డిర్ ర్ ర్ ....
కళ్ళజోడు పెట్టుకున్న అమ్మాయీ!
నల్ల కళ్ళజోడు పెట్టుకున్న అమ్మాయీ!
కాసేపు ఆపవమ్మ నీ బడాయీ!
ఒళ్ళు దగ్గరుంచుకుంటే ఉంది హాయి!
డింతక్క! దింతక్క! దొరికిందిరా పిట్ట —
డిర్ ర్ ర్ .... ॥కళ్ళ॥

కారుమీద ఎక్కగానె కన్నుగానవు
పక్కన మనిషున్నాడని తెలుసుకోవు
బురద నెత్తిమీద చల్లి పోయావు
చేతిలోన చిక్కావిపుడేమౌతావు.... ఇపుడేమౌతావూ
ఢింతక్క ఢింతక్క దొరికింపిరా పిట్ట
డిర్ ర్ ర్ .... ॥కళ్ళు॥

ఉన్నదానిననే గర్వముండకూడదు
లేనివాళ్ళలో అసూయ రేపకూడదు
మనుపటి కాలం కాదు
డబ్బుకు విలువే లేదు
హెయ్ హెయ్
మంచితనం లేకుంటే
మనిషిక్రింద జమకాదు ॥కళ్ళు॥

మన దెబ్బంటే ఎప్పుడు రుచి చూచి ఎరుగవు !
రబ్బరు బొమ్మల్లే గింగిరాల్ తిరిగేవు !
చక్కని అబ్బాయి చెయ్యి పడితేగాని
నీ తిక్క కాస్త వదలదే మైడియర్ రాణీ ॥కళ్ళు॥

పాట నెం. 3

రచన :_ రాజశ్రీ   పాడినవారు :_ సుశీల, ఘంటసాల

సరోజ : నీ నీడగా నన్ను కదలాడనీ
నీ గుండెలో నన్ను నిదురించనీ

రవి : నీ చూపులోన ప్రణయాల వీణ
శతకోటి రాగాలు వినిపించనీ
మైమరపించనీ ॥నీ నీడ॥

సరోజ : జాజులు తెలుపు, జాబిల్లి తెలుపు
నను మురిపించే నీ మనసు తెలుపు

రవి : కుంకుమ ఎరుపు, కెంపులు ఎరుపు
సుధలూరే నీ అధరాలు ఎరుపు
సరోజ : అనురాగాలే అనుబంధాలె
నిన్ను నన్ను ముడి వేయనీ
మది పాడనీ ॥ నీ నీడ॥
రవి : హరివిల్లు చూశా, నీ మేను చూశా
హరి విల్లులో లేని హొయలుంది నీలో
సరోజ : సెలయేరు చూశా, నీ దుడుకు చూశా
సెలయేటిలో లేని పొరవుంది నీలో
రవి : తీయని చెలిమి తరగని కలిమి
మనలో మదిలో కొనసాగనీ
ఊయల లూగనీ ॥నీ నీడగా॥

పాట నెం 4

రచన : రాజశ్రీ పాడినవారు : జమునారాణి

గౌరి పల్లవి : ఎడమొగం పెడమొగం ఏంది ఈ కత
ఉలకరూ పలకరూ ఏంది ఈ జత

చర : పాల గువ్వలాంటి పసందైన చిన్నది
మొగలి పూవులాగ – మొగం ముడుచు కున్నది
అందగాడి పచ్చనైన పసిడి బుగ్గలు
మందార పూలలాగ కందెనెందుకో
ఇది సిరాకో పరాకో గడుసరి అలుకో ॥ఎడమొగం॥

కోరి కట్టుకున్నదని ఏడిపించక
అలుసుచేసి ఆడితే అందదు సిలక
ఆడదాని దోర మనసు వెన్నలాంటిది
ఆశ తెలిసి మసలితే కరిగి పోతది
ఈ సిరాకూ పరాకూ ఎగిరి పోతది ॥ఎడమొగం॥

ఆలుమగల తగవు రచ్చకెక్క కూడదు
పట్టు విడుపు లేకుంటే మనువే కాదు
వగలు చూపి వడుపుగా వల విసరాలి
మగవాడిని నీ కొంగున ముడివెయ్యాలి
నా పలుకులోని కిటుకును తెలిసి మసులుకో ॥ఎడమొగం॥

పాట నెం. 5

రచన : రాజశ్రీ పాడినవారు : L. R. ఈశ్వరి

క్లబ్ డ్యాన్సరు :

విస్కీ గ్లాసు
ఇస్పేట్ ఆసు
మూడు చుక్కలు వేసుకో
పదమూడు ముక్కలు ఆడుకో
ఈ సుఖము...... పరవశము
ఇహ నీదే....నీదే....నీదే....అహ....అహ ॥విస్కీ॥

ఆడాలి అందాల జూదం
అది కావాలి మనకింక వేదం
ఆరార త్రాగాలి అమృతం
ఆ కసిలోన కొట్టాలి పందెం
ఇక్కడే....ఇప్పుడే....మార్చుకో జాతకం
లలల్ల....లలల్ల....లలల్ల.... ॥విస్కీ॥

నా కళ్ళలో వాడి ఉంది
నీ గుండెలో వేడి ఉంది
నా నవ్వులో మైకముంది
నీ జేబులో పైకముంది
చూసుకో....కాచుకో....గెలుచుకో
తురు....తురు....తురు....తూ ॥విస్కీ॥

పాట నెం. 6

రచన : దాశరథి

పాడినది : ఘంటసాల

సాకి : తెంచుకున్నావు రక్తపాశం
పెంచుకున్నావు ప్రేమపాశం
ఫలితం ఇంతే నమ్మా
త్యాగానికి ప్రతిఫల మింతే నమ్మా

పల్లవి : ఇంతే ఈ లోకం తీ రింతే
త్యాగానికి ప్రతిఫల మింతే నమ్మా ॥ఇంతే॥

పాలుపోసి పెంచావమ్మా
పాము కాటు వేసిందమ్మా
అనురాగం చూపావమ్మా
అవమానం పొందావమ్మా.... అమ్మా ॥ఇంతే॥

కన్నకొడుకునే కాదన్నావు
కడుపు తీపితో విలపించేవు
కన్నీరైనా తుడిచేవారు
కనరారమ్మా ఈ నాడు ॥ఇంతే॥

పసిడి కలలనే కన్నావమ్మా
పచ్చని బ్రతుకులు కోరావమ్మా
కన్న కలలే కల్లలు కాగా
కారుచీకటే మిగిలిందమ్మా ॥ఇంతే॥

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4,

టెక్నిషియన్సు :

మాటలు : రాజశ్రీ, దాసరి నారాయణరావు

పాటలు : రాజశ్రీ, కొసరాజు, దాశరథి

ప్లేబాక్ : ఘంటసాల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, జమునారాణి

సంగీతం : పెండ్యాల

డైరెక్టరు ఆఫ్ ఫోటోగ్రఫీ : జి. మోహనకృష్ణ

కళ : రాజేంద్రకుమార్ బి. ఎ.

కూర్పు : కె. దాశరథి

నృత్యాలు : హీరాలాల్, కె. యస్. రెడ్డి, తంగరాజ్

దుస్తులు : కృష్ణారావు

పబ్లిసిటీ : స్టూడియో రూప్‌కళ

ప్రెస్ పబ్లిసిటీ : వీకె అడ్వర్‌టైజర్సు

ప్రొడక్షను మేనేజరు : సిహెచ్. నారాయణ

స్టిల్సు : డి రాధాకృష్ణమూర్తి

పాటల రికార్డింగు : ఎస్.ఆర్. స్వామినాధన్ (విజయగార్డెన్స్)
పి. కోటేశ్వరరావు (జెమినీ)

అసోసియేట్ డైరెక్టరు : వి. మహేష్

సహాయ దర్శకులు : బోసు, వి. మోహన్

స్టూడియోలు : ఏ. వి. యం, శారద, అరసు, వీనస్